RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:7 SATURDAY ,MAY 9,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :7 శనివారం, మే 9, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, - మిగతా2లో

## ప్రాణహిత పై ప్రధానికి వివరించండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి



ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు పరిశీలించారు. నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. నాటు పడవలపై నదీ ప్రవాహాన్ని మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ - మిగతా2లో

## దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

### అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపనలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం - మిగతా2లో

## మూసీ తొలిదశ

### పనులకు 7,055 కోట్లు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్-1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి పేరుతో - మిగతా2లో

## పోలీస్ అధికారి భార్య హత్య

### కమిషనర్ సజ్జనార్ వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి



జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనుజా (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాల పై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు - మిగతా2లో

## కృష్ణానగర్ వరదకు పరిష్కారం చూపుతాం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



రాజధానిలో వర్షాకాలం వచ్చిందంటే రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అసలే ట్రాఫిక్, ఉప్పొంగే డ్రైనేజీలు.. తెరుచుకుని ఉండే మ్యాన్ హోల్స్ వెరసి వాహనదారులకు నరకప్రాయంగా ఉంటుంది. ఇక కృష్ణానగర్ నగర్ గురించి ఎంత చెప్పినా - మిగతా2లో

## యువత మత్తుకు దూరంగా ఉండాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి



యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. యువత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. టాలెంట్ ఆధారంగా మాత్రమే ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన – ప్రగతి - మిగతా2లో

## రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతి భద్రతలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికిపడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత - మిగతా2లో

## ప్రధాని పర్యటన తరవాత రాజకీయ మార్పులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు తెలిపారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను శుక్రవారం రామచందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. - మిగతా2లో

## బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమిం చాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణా భివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీ లో చేరారు.

## పోలీస్ అధికారి భార్య హత్య

-మొదటిపేజీ తరువాయి

రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనుజాను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ దారుణం చేసిందని తెలిపారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని.. తనుజ గ్రౌండ్ ఫో÷-లోర్‌లో ఉన్నారని వెల్లడించారు. ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్ల పై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని చెప్పారు. రిటైర్డ్ డీజీ తల్లి కోసం ఆమె హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీ తల్లి మరణించారని.. అప్పటి నుంచి తనుజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాల పై ఆరా తీస్తున్నామని తెలిపారు.

## కృష్ణానగర్ వరదకు పరిష్కారం చూపుతాం

-మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో కృష్ణానగర్ వరద సమస్యపై హైడ్రా ఫోకస్ పెట్టింది. కృష్ణానగర్ వరద సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. కృష్ణానగర్‌లో కాలువల్లో పూడిక తీత పనులు ముమ్మరం చేసింది హైడ్రా. స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌తో కలిసి పనులను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల వరద కాలువను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అధికారులు. నాలాల్లో డీసిల్టింగ్ పనుల్లో జీహెచ్ఎంసీతో కలిసి హైడ్రా భాగస్వామ్యం వహిస్తోంది. ఎగువ ప్రాంతాలైన జూబ్లీహిల్స్, వెంకటగిరి నుంచి వచ్చే మట్టి కారణంగా సమస్య తీవ్రత పెరుగుతోందని అంటున్నారు అధికారులు. వరద నీరు సాఫీగా వెళ్లేందుకు కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు చర్యలు చేపట్టామని అన్నారు. కృష్ణా నగర్ వరద ముప్పుకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రత్యామ్నాయ వరద కాలువ నిర్మాణంపై ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారని..8 నుంచి 9 అడుగుల లోతున్న కాలువల్లో 6 నుంచి 7 అడుగుల మేర పూడిక పేరుకుపోయిందని తెలిపారు అధికారులు. అవసరమైతే స్లాబులు తొలగించి పూర్తి స్థాయిలో పూడిక తొలగిస్తామని స్పష్టం చేశారు కమిషనర్ రంగనాథ్. నాలాపై నిర్మించిన ఒకటి రెండు ఇళ్లను గుర్తించామని... తప్పనిసరి పరిస్థితి వస్తేనే తొలగింపు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇళ్ల ఖాళీ చేయించటానికి ముందు నోటీసులు, తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు కమిషనర్ రంగనాథ్.

## ప్రధాని పర్యటన తరవాత రాజకీయ మార్పులు

-మొదటిపేజీ తరువాయి

ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతు న్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను శు క్రవారం రామచందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు రోజులపాటు పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్ని కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం చాలా ఉందని ఉద్ఘాటించారు. రెండు లక్షలకు పైగా మందితో ఈ సభ సక్సెస్ కాబోతుందని అన్నారు. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మోదీ సభ కోసం తరలి వస్తున్నారని తెలిపారు. ఈ సభ కోసం ప్రత్యేక రైళ్లు, బస్సులను ఏర్పాటు చేశామని రామచందర్‌రావు పేర్కొన్నారు.

# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదా చార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగు తాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్ఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మూసీ తొలిదశ పనులకు 7,055 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా ప్రాజెక్టును రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. నదిలోని చెత్తను తొలగించి, రివర్ బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది. వరద నియంత్రణకు రిటైనింగ్ వాల్స్‌ను నిర్మించనున్నారు. మూసీ రెండు వైపులా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణకు డీపీఆర్‌ను తయారీకి నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు వివరాలను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని సబ్ కమిటీ ఆదేశించింది. బస్టాండ్లు, ప్రధాన రోడ్లు, థియేటర్లలో ప్రచార వీడియోలు ప్రదర్శించనున్నారు. 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించడం లక్ష్యంగా నిర్ణయించారు. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రాజెక్ట్ సాంకేతిక పర్యవేక్షణకు సహకారం తీసు కోనున్నారు. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. నిర్మాణాల పై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచించారు. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మూసీపై రబ్బర్ డ్యామ్ నమూనాలను ఈ సందర్భంగా ఉపసంఘం పరిశీలించింది.

# ప్రాణహిత పై ప్రధానికి వివరించండి

-మొదటిపేజీ తరువాయి

ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, వికసిత్ భారత్ అని చెప్పుకునే కేంద్రం ఈ ప్రాజెక్టు విషయంలో పెద్ద మనసు చాటుకోవాలని కోరారు. బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఒక్క యూనిట్ కరెంటు కూడా ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి నీటిని తరలించే ఈ బృహత్తర కార్యాన్ని పూర్తి చేస్తామని, ఈ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు మానుకుని సహకరించాలని మంత్రి జూపల్లి కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మూడు జిల్లాలకు సాగు నీరు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని అన్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాలకు నష్ట పరిహారం చెల్లిస్తామని చెప్పారు. ఎల్లుండి(మే 10) తెలంగాణకు వస్తున్న ప్రధాని మోదీ పెద్దమనసుతో ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాగునీటి రంగంలో గ్రావిటీ ద్వారా నీటిని అందించే గొప్ప అవకాశాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాసిందని ఆయన విమర్శించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ, 2008లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. డా. బీఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. రూ. 38,500 కోట్ల అంచనా వ్యయంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. 106 కిలోమీటర్ల కాలువ పనులకు గానూ ఇప్పటికే 71.5 కిలోమీటర్ల మేర భూసేకరణ పూర్తయ్యి, 46 కిలోమీటర్ల మేర పనులు కూడా జరిగాయి. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టి, కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఆర్థిక భారం మోపిందని మండిపడ్డారు. గ్రావిటీ ద్వారా వెళ్లాల్సిన నీటిని పంపుల ద్వారా ఎత్తిపోయడం వల్ల అంచనా వ్యయం గణనీయంగా పెరిగిందని మంత్రి వివరించారు. దీనివల్ల రాష్ట్రంపై భారీగా ఆర్థిక భారం పడటమే కాకుండా, కరెంట్ బిల్లులు కూడా భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నది తలాపునే ఉన్న సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాల రైతులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడంతో ప్రస్తుతం ఆ నీటిని వినియోగించుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పూర్తి చేయడానికి కృత నిశ్చయంతో ఉందని జూపల్లి తెలిపారు. 150 మీటర్ల బరాజ్ నిర్మాణానికి అంగీకరించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతాం. దీనివల్ల మహారాష్ట్రలోని శివిని గ్రామానికి ఎలాంటి ముంపు సమస్య ఉండదు. భూములు నష్టపోయిన వారికి పరిహారం ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నాం.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

శుక్రవారం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కాళోజీ కళాక్షేత్రంలో మెగా జాబ్‌మేళా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ సత్యశారదదేవి పాల్గొన్నారు. ఈ జాబ్‌మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. సమాజంలో ఇప్పటి జనరేషన్‌లో చాలా మార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. మనం తప్పు చేయనంతవరకూ ఎవరికీ భయపడొద్దని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యానించారు. నిత్యం మనలో మనం యుద్ధం చేసుకోవాలని అన్నారు. యువత ఉద్యోగాల ప్రయత్నాలను ఆపొద్దని చెప్పుకొచ్చారు. యువత కష్టపడి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు. ఏఐ వచ్చిన తర్వాత ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. నేటి పోటీని తట్టుకుని నిలబడాలని అన్నారు.

# రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు

-మొదటిపేజీ తరువాయి

శాంతి భద్రతల క్షీణత పై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా, నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. 'పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతిభద్రతలు కుప్పకూలాయని' స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు. హోం శాఖను కూడా తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను రక్షించడంలోనూ, శాంతిభద్రతలను కాపాడటంలోనూ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి





-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 8

సుజాతనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, కొనుగోలు ప్రక్రియపై సమగ్రంగా ఆరా తీశారు. మొదటగా సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగం, ఇన్ పేషెంట్ విభాగం, మందుల గది, సిబ్బంది హాజరు నమోదు పత్రాలు, ఔట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి రోజువారీగా నమోదవుతున్న కేసుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రక్తపరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షల నిర్వహణ, ల్యాబ్ సేవల పరిస్థితి, పరీక్షల ఫలితాలను రోగులకు సమయానికి అందిస్తున్న విధానంపై ఆరా తీశారు. మందుల నిల్వ గదిని పరిశీలించి అందుబాటులో ఉన్న మందుల స్టాక్, అవసరమైన మందుల లభ్యత, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వార్డులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోగులకు పరిశుభ్రమైన వాతావరణంలో మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ, నిల్వలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం, మొక్కజొన్న నిల్వల వివరాలను పరిశీలించి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించి నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మొక్కజొన్న తరలింపునకు తగినన్ని లారీలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. లోడింగ్, రవాణా సమస్యల కారణంగా మొక్కజొన్న కేంద్రంలోనే నిల్వ ఉండిపోతుందని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే తగినన్ని లారీలు ఏర్పాటు చేసి రవాణా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పి.ఆర్-126 రకం ధాన్యంలో "పిన్ పాయింట్ డ్యామేజ్" ఉన్నదనే కారణంతో రైస్ మిల్లర్లు ధాన్యాన్ని స్వీకరించడం లేదని రైతులు వివరించగా, దీనిపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రైతుల ధాన్యం ఎక్కడా నిల్వ ఉండకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీరు, తేమ కొలిచే పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం రవాణా, నిల్వ, లోడింగ్ తదితర అంశాలలో సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, వైద్య అధికారులు డాక్టర్ రమేష్ కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరం పశు పోషణపై రైతులకు అవగాహన





పాపన్నపేట, ప్రతినిధి మే 08:(తెలంగాణ పత్రిక)

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు నాగ్సన్ పల్లి గ్రామంలో పశువైద్య శిబిరం మరియు పశు పోషణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పశువైద్య శిబిరం,దూడల ప్రదర్శన,పశుగ్రాస విత్తనాల పంపిణీ,వేసవిలో పశు వుల యజమాన్యంపై అవగాహన కల్పించారు.వైద్య శిబిరంలో 94 గేదెలు,48 ఆవులకు గర్భధారణ పరీక్షలు, చికిత్సలు 37 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించినట్లు పశువైద్యాధికారులు డా. సౌమ్య,డా. ప్రవీణ్ లు తెలిపారు. వైద్య శిబిరంలో పశువులకు గర్భధారణ పరీక్షలు,ఎదకు రాని పశు వులకు చికిత్సలు, సరైన సమయంలో కృత్రిమ గర్భాధారణ,మినరల్ మిక్సర్, సమతుల్య ఆహారం గురించి రైతులకు అవగాహన కల్పించామన్నారు. దూడల సంరక్షణ గురించి, దూడలకు ముర్రుపాలు తాగించడం,టీకాలు,దూడల పోషణ,పరిశుభ్రత,ఆడ దూడలప్రత్యేక సంరక్షణ, మరియు భవిష్యత్తులో పాలిచ్చే పశువులుగా వాటి ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. వేసవిలో పశువులకు చల్లని త్రాగునీరు,నీడ,గాలి ప్రసరణ ఎక్కువ ఎండ సమయంలో మేతకు లేదా రవాణాకు తీసుకు వెళ్లకుండా ఉండటం,అధిక పాలిచ్చే పశు వులకు ప్రత్యేక సంరక్షణ గురించి అవగాహన కల్పించామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దండెం సుశీల దుర్గయ్య,ఉపసర్పంచ్ ఎండీ.సిరాజ్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఎం.సతీష్ కుమార్,శివాజీ, పులి సురేష్,సమీర్,సిబ్బంది అడిగప్ప,సుధాకర్,యాదయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి,గోపాలమిత్రలు షర్ఫుద్దీన్,సాయిలు,బాలరాజ్ గ్రామ పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవన పనులను పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, మే 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్లతో మంజూరు చేసిన కామారెడ్డి జిల్లా ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. 2026 మే 25వ తేదీలోగా పనులను పూర్తి చేసి సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ఇందిరా మహిళా శక్తి భవనం వేదిక కావాలి. భవన నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడొద్దు. నిర్దేశించిన గడువులోగా, అన్ని సౌకర్యాలతో పనులు పూర్తి చేయాలి. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనం ఉపయోగపడేలా తీర్చిదిద్దాలి అని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డీఆర్డీఓ సురేందర్, డీపీఆర్ఈ దుర్గాప్రసాద్, పీఆర్ డీఈఈ స్వామి దాస్, డీ పీ ఆర్ ఓ తిరుమల. ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు లేని యువతి పెళ్లికి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్

కామారెడ్డి, మే8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండలం ధర్మరావుపేట్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని యువతి వివాహానికి సర్పంచ్ ఉమర్ దుస్తులు,మట్టెలు అందించగా,గ్రామ ఎన్నారై సభ్యులు రూపాయలు 15000 గల పుస్తేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సామాజిక సేవే తమ లక్ష్యమని,ముఖ్యంగా పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు సహాయం చేయడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.అవసరమున్న ప్రతి ఒక్కరికి సాధ్యమైనంత సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.



# వేసవి శిబిరానికి విద్యార్థులకు ఆహ్వానం

-ఆదర్శ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మొయిజ్ బేగ్..



వీణవంక ప్రతినిధి, మే 8( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం లోని ఆదర్శ పాఠశాల ఘన్ముక్ల లో 11 మే నుండి 25 మే వరకు వేసవి శిబిరం నిర్వహించబడునని, ప్రిన్సిపాల్ మొయిజ్ బేగ్ మాట్లాడుతూ.. మండలం లోని అన్నీ పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చునని,ఉదయం 8 నుండి 12 గంటల వరకు క్లాసెస్ జరుగునని,విద్యార్థుల పాఠశాలకి మరియు ఇంటికి రవాణా బాధ్యత తల్లిదండ్రులేవహించాలని,విద్యార్థులు తల్లిదండ్రుల సమ్మతి పత్రాన్ని తీసుకురావాలి.వేసవి శిబిరంలో పాల్గొనడానికి 100 మంది విద్యార్థులకు మాత్రమే అనుమతిఉంది.కార్యక్రమాలు:ఆటలు, సంగీతం , పాటలు, క్విజ్, భావప్రసార నైపుణ్యాలు, గణిత నైపుణ్యాలు, విజ్ఞానశాస్త్ర ప్రయోగాలు, వ్యక్తిత్వ వికాసం , అవసరాల ఆధారిత కార్యక్రమాలు మొదలైనవి.విద్యార్థులు తమ పేరు, పాఠశాల పేరు మరియు విద్యార్థి పెన్ నంబర్‌తో నమోదు చేసుకోవచ్చు. పేరు నమోదు కోసం సెల్ నెంబర్ 9908020318 లో సంప్రదించాలన్నారు.

# నిరుపేద సొంతింటి కల నెరవేరింది

--మల్లుపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

--ప్రజా పాలన సంక్షేమ వారోత్సవాల్లో సందడి



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 8

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. దీనిలో భాగంగా ప్రజాపాలన సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మండలంలోని మల్లుపల్లి గ్రామంలో మెట్టు బాలమణి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎంపీడీవో దామోదర్ సర్పంచ్ ఇమ్మడి నరేష్ కలిసి శుక్రవారం ప్రారంభించారు. సొంతింటి కల నెరవేయడంతో లబ్ధిదారులు అధికారులకు మిఠాయిలు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి నరేష్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్-రెవెన్యూ సరిహద్దులు పారదర్శకంగా నిర్వహించాలి :

-ఆర్డీవో జయచంద్ర రెడ్డి



వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 08 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి ఫారెస్ట్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని మంగళ్‌పర్తి, హస్తాల్పూర్ గ్రామ శివార్లలో ఉన్న సర్వే నంబర్లు 401, 283లకు సంబంధించిన ఫారెస్ట్-రెవెన్యూ సరిహద్దుల వివాదంపై చర్చించారు. సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టి నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తాసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ మరియు ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు

# పశువులకుఉచిత గర్భకోశ వ్యాధి నివారణ టీకాలు



కామారెడ్డి,మేరి,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ్ నగర్మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో శుక్రవారం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ టీకాలను వేశారు.ఈ సందర్భంగా మండల పశు వైద్య అధికారి రాంప్రసాద్ మాట్లాడుతూ..వేసవిలో పశువులను సంరక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ శిబిరంలో 30 గేదెలకు,25 ఆవులకు ఉచిత చికిత్స చేశారు.పాడి రైతులకు గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల నర్సింలు,ఉప సర్పంచ్ గంగాధర్,పశుగణ సహాయకురాలు అహల్య,బసవేద సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న కోనుగులు కేంద్రం ప్రారంభం



కామారెడ్డి, ఏప్రిల్8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిది)

యాసంగి సీజన్‌లో రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని కామారెడ్డి జిల్లాసదాశివనగర్ ప్రజాప్రతినిధులు రైతులకు సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.మొక్కజొన్న పంట క్వింటాల్‌కు మద్దతు ధర రూ.2400లు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవిశిరీష,సోసైటీ చైర్మెన్ కమలాకర్ రావు,సిడిసి చైర్మెన్ ఇర్షద్,మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సంగ్యానాయక్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,సీఈఓ విగ్నేష్ గౌడ్,సోసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# పశువులకు ఆరోగ్య పరీక్షలు, మందులు పంపిణీ: వెటర్నరీ వైద్యులు ఉజ్వల, శిరీష.



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 8.

పినపాక మండలం, ఏడుళ్ల బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తరెడ్డిపాలెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ శిబిరంలో పశువుల సంతానోత్పత్తి శిబిరం, దూడల ర్యాలీ, పశువుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ ఉజ్వల తెలిపారు.ఈ సందర్భంగా పశువులకు అవసరమైన మల్టీవిటమిన్లు, మినరల్ మిక్చర్లు, డీవార్మింగ్ మందులు పంపిణీ చేశారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, సంరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. దూడల ర్యాలీలో పాల్గొన్న రైతులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాగబోయిన చంద్రరావు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, పినపాక వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ శిరీష, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించండి..

-వీణవంక ట్రాన్స్కో ఏ ఈ సురేశ్వర చారి..

వీణవంక ప్రతినిధి, మే 8 ( తెలంగాణ పత్రిక).



వీణవంక, పోతిరెడ్డిపల్లి సబ్స్టేషన్ లలో ప్రతి నెల రెండవ శనివారం చేయు విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 08:30 గంటల నుండి 10:00 వరకు వీణవంక, నర్సింగాపూర్, లస్మక్క పల్లి,రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి శ్రీరాములపేట, కొత్తపల్లి, అచ్చంపల్లి, కొండపాక,హిమ్మత్ నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని, వీణవంక ట్రాన్స్కో ఏ ఈ సురేశ్వరచారి ఓ ప్రకటనలో తెలియజేశారు.

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

`TYJF రాష్ట్ర అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల ఆధ్వర్యంలో ఘన సమావేశం

-జర్నలిస్టుల ఐక్యతే లక్ష్యంగా ముందుకు TYJF

-రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఫెడరేషన్‌లో చేరేందుకు ఆసక్తి

పాపన్నపేట, ప్రతినిధి మే 08:(తెలంగాణ పత్రిక)



తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మే 5, 2026న జరిగిన ఈ సమావేశం రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. మీడియా రంగంలో పనిచేస్తున్న యువ జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, డిజిటల్ మీడియా ప్రతినిధులు, ఫ్రీలాన్స్ రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఫెడరేషన్ కార్యకలాపాలపై తమ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ మహబూబ్ ఎన్నిక కాగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తాటికొండ వెంకటేశం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా జగత్ కృష్ణ లడ్డు, రాష్ట్ర ట్రెజరర్‌గా ఎల్. మమత, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మేడ మల్లేశం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉమ, ఎం.డి. నయమత్ ఉల్లా మరియు పీవీ శర్మలను నియమించారు. ఈ సందర్భంగా టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఫెడరేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ సమస్యలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత, మీడియా స్వేచ్ఛ వంటి అంశాలపై టీజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు.అలాగే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది జర్నలిస్టులు టీజేఎఫ్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని, త్వరలో మరిన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుల ఐక్యతతోనే మీడియా రంగానికి గౌరవం, భద్రత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.జిల్లా కమిటీల ప్రకటనసంగారెడ్డి జిల్లా కమిటీసంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఆకాష్, ఉపాధ్యక్షుడిగా బోయిని శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం. రాజశేఖర్, జిల్లా ట్రెజరర్‌గా టి. సంగమేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగరాజు ఎన్నికయ్యారు.వికారాబాద్ జిల్లావికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ ముక్తార్ బాధ్యతలు స్వీకరించారు.మేడ్చల్ జిల్లా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా ఎం. మల్లేశం బాధ్యతలు చేపట్టారు.రంగారెడ్డి జిల్లారంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా సంధ్య ఎన్నికయ్యారు.మెదక్ జిల్లా కమిటీమెదక్ జిల్లా అధ్యక్షుడిగా మధుసూదనాచారి, ఉపాధ్యక్షుడిగా అంకం సురేష్ ఎన్నిక కాగా, పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షుడిగా హరీష్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, మీడియా రంగంలో యువతకు అవకాశాలు కల్పించడం, జిల్లా స్థాయిలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, యువ జర్నలిస్టులు మరియు టీజేఎఫ్ సభ్యులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశం అనంతరం సభ్యులంతా ఐక్యంగా పనిచేసి టీజేఎఫ్‌ను రాష్ట్రంలో బలమైన జర్నలిస్టుల వేదికగా తీర్చిదిద్దాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# మే 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం

-ఈ నెల 11 నుంచి జిల్లాలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభం.

-జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి మే 08:







జన గణనలో భాగంగా మొట్టమొదటి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లాలో జరగనుందని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. జనగణన--2027లో ప్రతి పౌరుడు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జనగణనపై శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయం వద్ద "జనగణన అవగాహన వాక్" ను చేపట్టారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు హాజరై, జనగణన అవగాహన వాక్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని మే 10వ తేదీ వరకు తమ వ్యక్తిగత సెల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, పూర్తయిన తర్వాత ఒక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే సరిపోతుందని అన్నారు. ఈ గృహ గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు సుమారు 33 ప్రశ్నలు అడుగుతారని, ఇంట్లో మంచినీటి సౌకర్యం, కారు, టీవీ, సెల్ ఫోన్ వంటి పలు కనీస సౌకర్యాల గురించి సమాచారం నమోదు చేస్తారని తెలిపారు. ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను ఆర్టీఐ చట్టం కింద కూడా ఎవరికీ ఇచ్చే అవకాశం ఉండదని తెలిపారు. ఈ హౌస్ లిస్టింగ్ 2027 ఫిబ్రవరిలో జరిగే ప్రధాన జనాభా గణనకు మొదటి దశ అని, ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానాలు చెప్పి సహకరించాలని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్.జి,ఆర్డీఓ వెంకటేష్,వివిధ శాఖలకుచెందిన జిల్లా అధికారులు,తహసీల్దార్లు, ఎంపీడీవోలు,ఎంఈవోలు,సిబ్బంది,యువత, విద్యార్థులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 08:





ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి. సంబధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ అంశాలపై జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు 13.05.2026 నుండి 21.05.2026, ప్రాక్టికల్ పరీక్షలు 22.05.2026 నుండి 25.05.2026 వరకు జరగనున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని, పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని, పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, బందోబస్తు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, పోస్టల్ సేవలు తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడి యట్ జనరల్ విభాగంలో 1050 మంది, వొకేషనల్ విభాగంలో 39 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 227 మంది, వొకేషనల్ విభాగంలో 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఇ.ఓ నాయిని వీరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రన్ ఫర్ కౌంట్ నిర్వహన

-పాల్గొన్న అదనపు కలెక్టర్ బి.ఎస్. లత.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 8



జగిత్యాల జిల్లాలో జనగణన 2027 పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం రన్ ఫర్ కౌంట్ కార్యక్రమం మినీ స్టేడియం నుండి మున్సిపల్ పార్క్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనకు జనాభా లెక్కల సేకరణ ఎంతో కీలకమని తెలిపారు. ఈసారి ప్రభుత్వం ప్రజలకు స్వీయ గణన చేసే అవకాశాన్ని కల్పించిందని పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభమయ్యే జనగణన కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ రన్ ఫర్ కౌంట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.జిల్లా ప్రజలందరూ జనాభా లెక్కల్లో సరైన వివరాలు అందించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అలాగే జనగణన 2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన రన్‌లో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీఓ, జగిత్యాల మున్సిపల్ కమిషనర్,జిల్లా అధికారులు, తహసీల్దార్లు,వివిధ శాఖల సిబ్బంది,విద్యార్థులు,యువజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతం







-అధిక రసాయన ఎరువుల వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని
-సేంద్రియ ఎరువులను అధికంగా వినియోగించాలి
-ప్రొఫెసర్ ప్రభాకర్ రెడ్డి, విజయలక్ష్మి

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 08 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా శెట్టిపల్లి కాలన్ గ్రామంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. టి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని పంట దిగుబడులు తగ్గుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు పశువుల ఎరువు, కోళ్ల ఎరువు, గొర్రెల ఎరువు వంటి సేంద్రియ ఎరువులను అధికంగా వినియోగించి యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. ఇలా చేయడం ద్వారా పురుగులు, తెగుళ్ల ఉధృతి కూడా తగ్గుతుందని వివరించారు. డా. డి. విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్వింటాకు రూ.500 బోనస్ పొందాలంటే రైతులు సన్నగింజ రకాలైన కెఎన్ఎం-1638, సాంబ మసూరి, సిద్ధి, జై శ్రీరాం వంటి వరి రకాలను సాగు చేయాలని సూచించారు. అదేవిధంగా మన ప్రాంతంలో అధికంగా సాగు చేస్తున్న వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్, మామిడి వంటి ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఉత్తం కుమార్, గ్రామ సర్పంచ్ శేఖర్ పాల్గొన్నారు. మొత్తం 68 మంది రైతులు హాజరై శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను ఆసక్తిగా తెలుసుకున్నారు.

# ఎడ్ల బండి - బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తుల మృతి.. ఇద్దరికీ తీవ్ర గాయాలు..

-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..

వీణవంక ప్రతినిధి, మే 8 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామ శివారులో గురువారం రాత్రి 8 గంటలకు ఎడ్ల బండి - బైక్ ఢీకొని ఇద్దరు మృతిచెందగా, ఇద్దరు గాయాల పాలయ్యారు. వివరాల్లోకి వెళ్తే వల్బాపూర్ - జమ్మికుంట ప్రధాన రహదారిపై ప్రాణాంతక రహదారి ప్రమాదం తేదీ 07-05-2026 రాత్రి 20:00 గంటల సమయంలో వల్బాపూర్ - జమ్మికుంట ప్రధాన రహదారిపై ఒక ఘోర రహదారి ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:మృతుడు: మైస సురేందర్ (తండ్రి: అంకుస్), వయస్సు: 45 ఏళ్లు, కులం: ఎస్సీ-మాదిగ, వృత్తి: ఆర్టిసి కండక్టర్, నివాసం: జమ్మికుంట.వాహనం: బైక్ నంబర్ ఏపీ 15 ఏ ఎల్9581,క్షతగాత్రులు (బైక్ వెనుక కూర్చున్న వారు): 1. మరాపల్లి దేవేందర్ (50 ఏళ్లు), నివాసం: జమ్మికుంట,2. మైస శ్రీవాస్తవ (12ఏళ్లు),నివాసం:జమ్మికుంట.రెండవ పార్టీ: శీలం శ్రీనివాస్ రెడ్డి (50 ఏళ్లు), నివాసం: వల్బాపూర్ గ్రామం. ఈయన ఎడ్లబండిని నడుపుకుంటూ వెళ్తున్నారు. ప్రమాద వివరాలు:మృతుడు మైస సురేందర్ తన బైక్ పై ఇద్దరు వ్యక్తులతో కలిసి జమ్మికుంట వైపు వెళుతుండగా, వల్బాపూర్ గ్రామ శివార్లలోకి చేరుకోగానే ఎదురు దిశ నుండి కాలి నడకన ఎడ్లబండిని తోలుకుంటూ వస్తున్న శీలం శ్రీనివాస్ రెడ్డిని ఢీకొట్టారు.ఈ ప్రమాద ధాటికి బైక్ నడుపుతున్న వ్యక్తి మరియు వెనుక ఉన్న వారుకిందపడిపోయారు. బైక్ నడుపుతున్న మైస సురేందర్ అక్కడికక్కడే మృతి చెందగా, మిగిలిన ఇద్దరుప్రయాణికులు మరియు ఎడ్లబండి వ్యక్తికి తీవ్ర రక్తగాయాలయ్యాయి.ప్రస్తుత పరిస్థితి:గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు ప్రక్రియ జరుగుతుందని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.






# రైతులు కష్టాల్లో ఉంటే రాజకీయమా..?

-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 8

రైతులు కష్టాల్లో ఉంటే ప్రతిపక్ష నాయకులు రాజకీయం చేయడం తగదని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల మార్కెట్ యార్డులోని తడిసిన మొక్కజొన్న,వరి ధాన్యాన్ని మంత్రి పరిశీలించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తడిసిన ధాన్యం ప్రభుత్వం కొంటుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా పంటలకు మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటుందని ఆరోపించారు రైతులకు మద్దతు ధర అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా 4వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు.గత బీఆర్ఎస్ పార్టీ రైతులను ఏనాడు పట్టించుకోలేదని అప్పటి సీఎం కేసీఆర్ రైతులు వరి సాగు చేస్తే ఉరే అన్నారని గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ పై మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో రానున్న రోజుల్లో మరింత ఆదాయాన్ని సమకూర్చుకోవాలని, ముందు చూపుతో సీఎం రేవంత్ ఫ్యూచర్ సిటీకి అభివృద్ధి చేస్తున్నారని,ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా రాష్ట్రానికి వివిధ పనుల ద్వారా ఆదాయం పెరుగుతుందని మంత్రి అడ్లూరి అన్నారు. మంత్రి వెంట జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# పాడి రైతుల ఆర్థిక అభివృద్ధిలో పశుసంపద కీలకం

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాన్

కామారెడ్డి, మే 08, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పాడి రైతుల ఆర్థిక అభివృద్ధిలో పశుసంపద కీలకపాత్ర పోషిస్తుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అన్నారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం లింగాపూర్ గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిరంలో మొత్తం 20 గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్సలు అందించగా, 16 పశువులకు సాధారణ వైద్య సేవలు అందించారు. అలాగే 23 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. కాఫ్ ర్యాలీ నిర్వహించి 35 మంది రైతులకు పశు సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, పాడి రైతుల ఆర్థికాభివృద్ధిలో పశు సంపద కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడం ద్వారా ఉత్పాదకత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పశు వైద్య సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దూడల సంరక్షణ, పశుగ్రాసాల సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. పశువైద్యాధికారి డా. రవికిరణ్ రైతులకు పశుపోషణ, దూడల సంరక్షణ, పశుగ్రాసాల పెంపకం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డా. భరత్, కౌన్సిలర్ కాసర్ల రాణి, విజయ్ డైరీ అధ్యక్షుడు బండారి నరేందర్ రెడ్డి, కార్యదర్శి మంచాల రాజు, సంజీవ్ రెడ్డి, పాడి రైతులు, పశు వైద్య సిబ్బంది బి. ప్రవీణ్ గౌడ్, గోపాలమిత్రులు ఎన్. శ్రీనివాస్, బాబాగౌడ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

-ఆర్డీవో జయచంద్రారెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 08 (తెలంగాణ పత్రిక):

రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోళ్లు వేగంగా నిర్వహించాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెల్దుర్తి మండలంలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి గోదాంల పరిస్థితి, ధాన్యం నిల్వలను పరిశీలించారు.ధాన్యం లోడుతో వచ్చిన లారీలను వెంటనే అన్‌లోడ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించాలని సిబ్బందికి సూచించారు. హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తాసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ పాల్గొన్నారు.



## మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో పలు వివాహ వేడుకలకు హాజరు....ఎమ్మెల్యే బిఎల్ఆర్

-మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ - బాలకృష్ణ
-వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష - నవీన్



మిర్యాలగూడ ప్రతినిధి//మే 8:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన శుభకార్యాల్లో పాల్గొన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, లు హాజరై నూతన వధూవరులను అక్షతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన జంటలు తమ వైవాహిక జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులతో కాసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ 2025-26 లోన్ లకి ఇంటర్వ్యూలు నిర్వహణ




మాడ్గులపల్లి//నల్గొండ//మే 8:(తెలంగాణ పత్రిక):-

ఎస్సీ కార్పొరేషన్ లోన్ 2025-26 నాకు సంబంధించి మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు సంబంధించి 167మంది లబ్ధిదారులు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. వీరికి శుక్రవారం రోజు మండల పరిషత్ కార్యాలయం నందు మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. వంశీధర్ అధ్యక్షతన మండల స్థాయి కమిటీ బ్యాంకు మేనేజర్ల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగినది.167మందికి గాను 135మంది హాజరు అయినారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో సరోజ పావని, ఎంపీ ఓ టి.సంగీత మరియు వివిధ బ్యాంక్ మేనేజర్లు పాల్గొనడం జరిగింది.

## అత్యవసర పరిస్థితిలో రక్తదానం చేసిన దాసరి సాంబశివరావు


కొత్తగూడెం ఆర్ సి, మే 08: ( తెలంగాణ పత్రిక)



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న నునావత్ రాము అనే పేషెంట్‌కు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో సామాజిక సేవకుడు దాసరి సాంబశివరావు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. పాల్వంచ సమీపంలోని పాలకోయి తండాకు చెందిన నునావత్ రాము ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు రక్తం కోసం ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దాసరి సాంబశివరావు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పేషెంట్ కుటుంబ సభ్యులు దాసరి సాంబశివరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని ఆయన కోరారు.

## శ్రీనివాస్ గౌడ్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్

కామారెడ్డి, మే 08,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని అంబారిపేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,సింగిల్ విండో వైస్ చైర్మెన్ రంగోల్ శ్రీనివాస్ గౌడ్ కి ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ కావడం జరిగింది.విషయం తెలుసుకున్న కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శుక్రవారంఅంబారిపేట్ లోని వారి ఇంటిలో శ్రీనివాస్ గౌడ్ ని పరామర్శించి బాగోగులు తెలుసుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని చెప్పారు. వారి వెంట గ్రామ సర్పంచ్ అరుట్ల కవిత అనిల్,మాజీ సర్పంచ్ సలీం,మాజీ పార్టీ అధ్యక్షులు సరికొండ శంకర్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ముగిసిన ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున 2025- 26 సంవత్సరం గాను ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలను నిర్వహించారు ఇందులో భాగంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రాజేందర్ మండల పంచాయతీ అధికారి సుధాకర్ తోపాటు గంభీరావుపేట ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సురేష్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ మనోహర్ ఎస్బిఐ కొత్తపల్లి బ్యాంకు మేనేజర్ రితీష్ కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లింగన్నపేట మేనేజర్ మల్లేశం పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి 106 మంది అప్లై చేసుకోగా 80 మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

## ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 59 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా నాయకులు రాజ్ వీర్ పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ మాట్లాడుతూ నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ముఖ్యపాత్ర పోషించిన పొన్నం ప్రభాకర్ చేసిన ఉద్యమ సందర్భాలను గుర్తు చేసుకున్నారు పొన్నం ప్రభాకర్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీడీ కార్మికుల కు పెరిగిన వేతనాలు

-సత్యంనూతన బీడీ కార్మికుల సంఘం కార్యదర్శి

కామారెడ్డి ,మే 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో గల ఏడు లక్షల మంది బీడీ కార్మికుల నూతన వేతన పెంపు చర్చలు సఫలమైనందున కార్మికుల వేతనాలు పెంచుటకు యజమాన్యం కార్మిక సంఘాల మధ్య సఫలీకృతమయ్యాయి అని నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్యం తెలిపారు. బీడీ కార్మికులకు 1000 బీడీల తయారీకి ప్రస్తుత వేతనంపై ఆరు రూపాయలు, ప్యాకింగ్ కార్మికులకు ప్రస్తుత వేతనంపై 4500 రూపాయలు, నెలసరి కార్మికులకు 2200 పెరిగినట్లు సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. పెరిగిన ఈ వేతనాలు మే నెల నుండి అమల్లోకి వస్తాయని ఆయా కంపెనీల పరిధిలో పనిచేసే బీడీ కార్మికులు చాటాన్ కార్మికులు ప్యాకింగ్ కార్మికులు గమనించాలని ఆయన సూచించారు.

## కామారెడ్డిలో రెచ్చిపోతున్న దొంగలు

కామారెడ్డి , మే,08,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలో దొంగలు రెచ్చిపోయారు. అర్ధరాత్రి ఓ మార్ట్లో చొరబడిన ఇద్దరు గుర్తు తెలియని యువకులు రూ.లక్ష నగదు తీసుకుని పారిపోయారు. పట్టణంలోని శ్లోక మార్ట్ సిబ్బంది ఎప్పటిలాగే గురువారం రాత్రి మూసేసి వెళ్లిపోయారు. అర్ధరాత్రి తర్వాత ఇద్దరు యువకులు మార్ట్ అద్దాలు పగులగొట్టి లోపలికి చొరబడినట్టుగా తెలుస్తోంది. మార్ట్ వద్ద ఉన్న సీసీ కెమెరాలో చోరీకి పాల్పడిన వ్యక్తుల దృశ్యాలు రికార్డయ్యాయి. క్యాష్ కౌంటర్ వద్ద డ్రాలో ఇద్దరు యువకులు నగదు కోసం వెతికినట్టుగా సీసీ కెమెరాలో రికార్డయింది. నగదు లభించగానే పారిపోయారు. రోజు మాదిరిగా శుక్రవారం ఉదయం మార్ట్ ఓపెన్ చేయడానికి వెళ్లిన యాజమాన్యం పగిలిన అద్దాలను చూసి ఆందోళనకు గురయింది. చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పిల్లల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

-ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 08, తెలంగాణ పత్రిక

పిల్లల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలలపై నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది ఆడెపు వేణు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, జూూూ పి.లక్ష్మణాచారి సమన్వయంతో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భద్రత, హక్కుల పరిరక్షణ మరియు లైంగిక వేధింపుల నివారణ లక్ష్యంగా





జాతీయ న్యాయ సేవాధికర సంస్థ మార్గదర్శకాల మేరకు "జాగృతి" పథకం -- 2025 కింద "సురక్షిత్ బచ్పన్ సురక్షిత్ భవిష్య" కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో బాలలపై లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించే పోక్సో చట్టం (2012) పై విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరిగిందని



తెలిపారు. పిల్లలు ఎలాంటి భయాందోళనలకు గురైనా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సదస్సులో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్. మల్లేశ్ యాదవ్, లోక్ అదాలత్ సభ్యులు గుర్రం అంజనేయులు, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

-కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 08, తెలంగాణ పత్రిక

రైస్ మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని, సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రం, ఎగ్లాస్ పూర్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నాగారం, కనగర్తి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను, కొలనూర్ గ్రామంలోని మారుతి రైస్ మిల్లును, కనగర్తి గ్రామంలోని సరస్వతి, కనకదుర్గ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని జాప్యం చేయకుండా తూకం వేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అన్ని కొనుగోలు



కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను, మిల్లులను అధికారులు పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు



వాహనాల ద్వారా తరలించిన ధాన్యం బస్తాలను వేగంగా దింపుకొని, తిరిగి వాహనాలను కొనుగోలు కేంద్రాలకు పంపించేలా చూడాలని రైస్ మిల్లర్ల యజమానులను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మిల్లులకు వచ్చిన ధాన్యం అన్ లోడ్ చేయడంలో జాప్యం జరుగుతుందని, దీని వల్ల కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలు ఎక్కువ సంఖ్యలో నిల్వ ఉంటున్నాయని అన్నారు. హమాలీల సంఖ్యను పెంచుకుని అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తనిఖీలో కోనరావుపేట తహసీల్దార్ వరలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# పశువులు ఆరోగ్యంగా ఉంటేనే ఫెర్టిలిటీకి ఉపకరిస్తాయి

-వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్..

వీణవంక ప్రతినిధి, మే 8 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యక్రమంలో భాగంగా, నరసింహులపల్లి గ్రామంలో పశు గర్భ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ పశు వైద్య శిబిరంలో పశువులకు ఉచిత గర్భ నిర్ధారణ పరీక్షలు, పశువులు లో ఏద రావడానికి రైతులు పాటించాల్సిననియమాలను, సలహాలను పశు వైద్యాధికారులు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పశువులు సంతాన ఉత్పత్తి జరగడానికి, పశువులను ఎల్లప్పుడు



ఆరోగ్యంగా చూసుకోవాలని, అలాగే వాటి కావలసిన దాన, గడ్డి, క్యాల్షియం, ఇతరత్రా టానిక్లను ఎప్పటికప్పుడు అందిస్తూ, పశువులను వ్యాధులు సోకకుండా కంటికి రెప్పలాగా చూసుకోవాలని, ప్రభుత్వ నియమాలు పాటిస్తూ, పశువులకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని, పశువులలో ఎద లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే గమనించి, దగ్గర్లో ఉన్న ఆసుపత్రి, లేదా గోపాలమిత్రతో కృత్రిమ గర్భధారణ చేయించాలన్నారు. పాడి పశువులతో రైతుల ఇంట్ల సిరులు కురుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్,పశువైద్యాధికారులు శ్రీకాంత్, అభిలాష్, వెటర్నరీ సిబ్బంది, గోపాల మిత్రలు, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక శివాలయంలో క్షీరాభిషేకం చేసిన హనుమాన్ స్వాములు

-ఆధ్యాత్మిక చింతనతో మొదలైన దైవదర్శనాలు..

వీణవంక ప్రతినిధి, మే 8 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని పురాతన శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ శివాలయంలో శుక్రవారం ఉదయం బీరన్న కుటిరానికి చెందిన హనుమాన్ స్వాములు భక్తిశ్రద్ధలతో, ఆదిదేవుడైన పార్వతీ సమేత పరమేశ్వరునికి, ఉదయత్ పూర్వం బ్రాహ్మణ సన్నిధానంలో వేదమంత్రోత్ర నడుమ, స్వచ్ఛమైన గోవు పాలతో అభిషేక కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. అనంతరం హనుమాన్ స్వాములు మాట్లాడుతూ.. హనుమాన్ మాల ధరించిన నాటి నుండి మాల దీక్ష విరమణ చేసేవరకు ఆధ్యాత్మిక భావనతో ప్రతి దేవాలయంలో దర్శనం తో పాటు, అభిషేకాలు చేయడం, స్వామివారికి అభిషేకాలు అర్చనలు చేయడం జరుగుతుందని, గ్రామంలోని వైష్ణవ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో శ్రవణా నక్షత్ర యుక్త శనివారం అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు జరుపనున్నామని, నిత్యం హనుమాన్ ఆలయంలో రోజువారి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దైవ దర్శనాలలో భాగంగా అభిషేక ప్రియుడైనటువంటి బోలా శంకరున్ని గోవు పాలతో ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలు పటిస్తూ, స్వామివారికి అభిషేకం,అర్చనలు చేస్తూ, స్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు. భక్తులు తమ గ్రహ దోషాలను తొలగించుకునేందుకు సోమవారం, శుక్రవారం విధిగా శివాలయాన్ని దర్శించుకుని అభిషేకం చేస్తున్నట్లయితే సర్వ దోషాలు దూరమైతాయన్నారు. ఈ క్షీరాభిషేకంలో గురు స్వాములు ముద్దెర శ్రీనివాస్, మల్లెత్తుల సదయ్య,ముష్కు రంజిత్, స్వాములు చిన్నాల శ్రీకాంత్, గెల్లు రాకేష్,మద్రి రణధీర్, కొమ్ము అఖిల్,గెల్లు రాజు, శనిగరం రమేష్, తాళ్ల పెల్లి అనిల్,తాళ్ల పెల్లి నాగరాజు, తాళ్ల పెల్లి అఖిల్,దాద సాత్విక్, ఆవుల అజయ్, నాగ





సాయి,మల్లెత్తుల సాత్విక్,ముష్క హర్షవర్ధన్ తదితర స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

-ప్రణాళికాబద్ధంగా ఏసంగి ధాన్యం కొనుగోలు
-జిల్లాలో రోజుకు 480 లారీల ధాన్యం తరలిస్తున్నారు
-ధాన్యం తూకంలో పారదర్శకంగా జరిగేందుకు పటిష్ట చర్యలు
-జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 08 మే

రైతు సంక్షేమంలో భాగంగా మెదక్ జిల్లాలో 533 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై కలెక్టర్ గారు ఒక ప్రకటన విడుదల చేస్తూ రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల



ఖాతాలలో సంబంధిత నగదును జమ చేసే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ కొనసాగించడం జరుగుతుందని, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి 67,489,480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చెసి 62.87 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడము జరిగింది అని తెలిపినారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్ల తో కప్పి ఉంచాలని కేంద్రాల నిర్వాహకులకు తెలియజేయటం జరిగింది. ధాన్యం కొనుగోలు, రవాణా అంశాలలో వేసవి ఉష్ణోగ్రతతో పాటు ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న ఎన్నికల సందర్భంగా రైస్ మిల్లుల నందు హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యం త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని, వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు.టార్పాలిన్లు 15540, తూకం వేసే యంత్రాలు 668 ప్యాడీ క్లీనర్లు 278 తేమ శాతం చూసే మెషిన్లు 664 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని కలెక్టర్ సూచించారు.

# చెరువులో పూడిక మట్టిని ఎత్తి రైతుల ట్రాక్టర్లలో పోసిన ఎమ్మెల్యే జారె

-ఇండ్ల స్థలాలతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన 18 మంది లబ్ధిదారుల వివరాలు వెల్లడి

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మే 08)

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 4వ తేది సోమవారం నుంచి 9వ తేది శనివారం వరకు జరుగుతున్న రైతు వారోత్సవాలలో భాగంగా శుక్రవారం దమ్మపేట మండల కేంద్రంలో గల కోమల చెరువులో పూడిక మట్టిని ఎత్తి రైతుల ట్రాక్టర్లలో పోస్తున్న ఉపాధి హామీ కూలీలతో కలిసి ఎమ్మెల్యే పని చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎం.పి.డి.ఓ, సర్పంచ్, నీటి పారుదల శాఖ డీఈ, ఏఈ తదితరులు మాట్లాడుతూ చెరువుల్లోని పూడిక మట్టిని పొలాలకు తరలించడంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది అని చెరువుల్లో పూడిక తీయడం వల్ల చెరువు నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది అని, అంతేగాక రైతులు తమ పొలాలకు సారవంతమైన మట్టిని తరలించుకుంటే నేల సారవంతమై అధిక దిగుబడిని ఇస్తుంది కావున రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆయా చెరువుల సమీప ప్రాంత రైతులు ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్ జిరాక్స్ లతో ముందుగా నీటి పారుదల శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. కాగా ఎటువంటి అనుమతులు లేకుండా చెరువుల్లో మట్టి త్రవ్వకాలు జరపకూడదు అన్నారు. రైతులతో, ఉపాధి హామీ మహిళలతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



మాట్లాడించి సమస్యలు తెలుసుకున్నారు. పేరంటాల చెరువు కట్ట తెగి వర్షాకాలంలో రైతుల పొలాలు ముంపుకు గురు అవుతూ ఉంటే కట్టను కాకుండా పేరంటాల చెరువు నుండి కోమల చెరువుకు వచ్చే కాలువను కూడా పటిష్టం చేశాం అన్నారు. తదనంతరం ఏమ్మేలీ జారె ఆదినారయణ ఇటీవల వివాహము అయిన వధు, వరువులను వారి ఇండ్లకు వెళ్ళి అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. తదనంతరం దమ్మపేట శివారు మల్లారం రైతు వేదిక నందు జరిగిన సమావేశంలో తహశీల్ధర్ రామ్ నరేష్ మధ్యలో ఫౌండేషన్ లెవెల్



లో ఆగిపోయి కట్టకుండా ఉన్నా ఇండ్ల స్థలాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన లబ్ధిదారుల పేర్లు చదివినిపించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ 18 లబ్ధిదారులలో ఎవరైనా అనర్హులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి అని, ఎవరికి అయిన అభ్యంతరాలు ఉంటే ఎవరైనా మాట్లాడవచ్చు అని అడగగా అభ్యంతరాలు ఎవరూ చెప్పకపోతే ఇప్పుడు పేర్లు రాని వారు మరో రెండు విడతల్లో మేము ఇచ్చేవి ఉన్నవి తప్పనిసరిగా అందరికి వచ్చేలాగా చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వాసం రాణి శ్రీను, కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకటురామారావు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, బాలాజీ, చిన్నశెట్టి యుగంధర్, గోపి, సత్యనారాయణ, కందుల వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, బత్తుల సాయి, పూనెం పొలమ్మ, పిట్టల శ్రీనివాసరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

-త్వరగా గృహ ప్రవేశాలు నిర్వహించాలి

కామారెడ్డి , మే 08,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో నిర్మాణంలో ఉన్న కామారెడ్డి మండలం లింగపూర్ గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పురోగతిని, పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్, మిగిలిన పనులను వేగవంతం చేసి లబ్ధిదారులకు త్వరితగతిన



గృహ ప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అలాగే నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశించిన గడువులోగా ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, మే 08,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రైతులు పండించిన ప్రతి ధాన్య గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతమైన చర్యలు చేపట్టాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని లింగాపూర్ గ్రామంలో మేప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్య కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, ఇప్పటివరకు జరిగిన ధాన్యం సేకరణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు తక్షణమే అదనపు హమాలీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు సిబ్బంది ఏర్పాటు ద్వారా రైతులకు నిరీక్షణ తగ్గుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, త్వరితగతిన తూకాలు పూర్తి చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కొనుగోలు ప్రక్రియ ద్వారా మేప్మా సంఘానికి లభించే కమిషన్ మొత్తాన్ని సభ్యులందరికీ ప్రయోజనం చేకూరే విధంగా వినియోగించాలని, తద్వారా సంఘం ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ధాన్యం కొనుగోలు ప్రక్రియను లక్ష్యానికి అనుగుణంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, ధాన్యం సేకరణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని




హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి (డీఆర్డీఏ), జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ), సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్, మేప్మా పీడీ, తహసీల్దార్, జిల్లా రవాణా అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి తదితరులు పాల్గొన్నారు.


# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి మే 08, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేసి, నిరంతర పర్యవేక్షణ కొనసాగించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గోదాం పరిసర ప్రాంతాల భద్రత, రికార్డుల నిర్వహణ, సీలింగ్ ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు.

# మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ వల్లాల శ్రీనివాస్ తల్లి పార్థివ దేహాన్ని నివాళులు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి//మే 8:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణం 13వ వార్డు రామచంద్రగూడెంకు చెందిన మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ వల్లాల శ్రీనివాస్ తల్లి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయాన్నే మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు రామచంద్రగూడెం కు చేరుకొని వల్లాల శ్రీనివాస్ తల్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు. వారి వెంట కౌన్సిలర్ తిరుమలగిరి వజ్రం, అన్నపర్తి గంగాధర్, వేణు, పూనాటి లక్ష్మీనారాయణ, తిరుమలగిరి అంజి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

# ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి ఎస్సై సునీల్



కోటగిరి తెలంగాణ పత్రిక మే 8 .

కోటగిరి మండలంలోని ఏక్లాస్ పూర్ గ్రామంలో "మన ఊరు మన భద్రత" మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమావేశం సందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ.... గ్రామాలలో సిసి కెమెరాల పై ప్రాముఖ్యత వాటి వివరాలను గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సురక్షితమైన డ్రైవింగ్ కోసం ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఫోర్ వీలర్ వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టును ధరించాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన పత్రాలను కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహన నడిపే వారు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈర్వంత్ పటేల్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు గ్రామస్తులు ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి
- మత్స్య ప్రగతి, ప్రణాళికలో పాల్గొన్న కలెక్టర్, మేయర్



తెలంగాణ పత్రిక నిజామాబాద్, మే 08 :

అన్ని వర్గాల వారి అభ్యున్నతి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, విరివిగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మత్స్య ప్రగతి, ప్రణాళిక సమావేశం నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ ఉమారాణి తదితరులు విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. మత్స్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, అమలవుతున్న పథకాలు, ఇప్పటివరకు ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందిన లబ్దిదారుల వివరాలను అధికారులు తెలియజేశారు. మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మత్స్యకారులకు అనువుగా జిల్లాలో పుష్కలంగా జల వనరులు, చెరువులు ఉన్నాయని ఇక్కడి నుండే చేప పిల్లల పెంపకం చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని అన్నారు. మత్స్యకారులకే కాకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కింద రూ.5 లక్షలు ప్రమాదవశాత్తు చనిపోతే అందజేయడం జరుగుతుందని, అందుకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. మత్స్యకారులకు పింఛన్ అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అదేవిధంగా అర్సపల్లి లో మత్స్యకారుల కోసం కేటాయించిన భూమి గతంలో కబ్జాకు గురైందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని కాపాడటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ భూమిని పూర్తి స్థాయిలో కాపాడే విధంగా జిల్లా అధికారుల చొరవ తో ప్రహరీ నిర్మాణం చేపట్టడం తో పాటు సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ,ఇదివరకు మత్స్య శాఖకు సంబంధించి కార్యక్రమాలు మొక్కుబడిగా జరిగేవని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ మత్స్య కార్మికుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అప్పుడే అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగల్గుతారని సూచించారు. అర్సపల్లిలో గల ఎంతో విలువైన మత్స్య కార్మిక సంఘం స్థలం కబ్జాకు గురి కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించి, సీ.సీ కెమెరాలు పెట్టిస్తామని ప్రకటించారు. ఈ మేరకు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. కాగా, ఆయా సంఘాలకు ప్రభుత్వ పరంగా కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంఘ బాధ్యులు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా హితవు పలికారు. ఉత్తమ పనితీరు కనబర్చిన మత్స్య కార్మిక సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడీ ఆంజనేయ ప్రసాద్, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం నిల్వకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి

నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక మే 9

జిల్లాలో రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యం నిల్వ విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తుగా అదనపు స్థలాలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, గోదాముల లభ్యత, రవాణా సౌకర్యాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని సూచించారు. నిల్వ సామర్థ్యం సరిపోని పక్షంలో ప్రైవేట్ గోదాములు, ఇతర ఖాళీ ప్రదేశాలను గుర్తించి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ



వేగవంతం చేసేందుకు అవసరమైన మేర లారీలు, హమాలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కేంద్రాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయాల్లో సరిపడా లైటింగ్ సౌకర్యం ఉండేలా



చూడాలని ఆదేశించారు. ధాన్యం తూకంలోనూ, రవాణాలోనూ ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విశేష సేవలు

-బాంబు డిస్పోజల్ బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం క్రైం మే 08(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న బాంబు డిస్పోజల్ బృందం సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత అటవీ ప్రాంతాల్లో ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాంబు గుర్తింపు, నిర్వీర్యం వంటి అత్యంత ప్రమాదకర బాధ్యతలను సమర్థవంతంగా



నిర్వహిస్తున్న బాంబు డిస్పోజల్ బృందం సేవలు ప్రశంసనీయమని తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ అప్రమత్తతతో విధులు నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు గౌరవం తీసుకువస్తున్నారని అన్నారు. విధి నిర్వహణలో సాంకేతిక నైపుణ్యం, సమన్వయం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించిన ఎస్పీ, ప్రజల ప్రాణాలు కాపాడటంలో బాంబు డిస్పోజల్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా భావంతో పనిచేయాలని ఆకాంక్షిస్తూ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# పేదల సొంతింటి కలలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

-కామారెడ్డిడిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

కామారెడ్డి ,మే 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లానిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ జక్కాపూర్ గ్రామాలలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాల్లో కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాల స్వప్నాలు సాకారం అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్. రవీందర్ రెడ్డి నిజాంసాగర్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంకు లక్ష్మయ్య మహమ్మద్ నగర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నాయకులకు ఘన స్వాగతం



పలికి, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

# సిండికేట్లకు అండగా ఎక్సైజ్ యంత్రాంగమా..?

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ మే 08(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మద్యం సిండికేట్ల అక్రమ దందా రోజురోజుకు విస్తరిస్తుండగా, అబ్కారీ శాఖ అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా ఆరోగ్యం, యువత భవిష్యత్తు, గ్రామాల శాంతిభద్రతల కంటే మామూళ్లకే అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బూర్గంపాడు, సారపాక, లక్ష్మీపురం, సుజాత నగర్, దుమ్ము గూడెం, చర్ల పరిసర ప్రాంతాల్లో బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ, ఎక్సైజ్ శాఖ మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేని ప్రాంతాల్లో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. గ్రామాల్లో చిన్న చిన్న దుకాణాలు, కిరాణా షాపులు, గుడిసెలను కేంద్రాలుగా మార్చుకుని బెల్ట్ షాపులు నడుపుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి తనిఖీలు




నిర్వహించడం లేదని ఆరోపిస్తున్నారు. మద్యం సిండికేట్లు గ్రామీణ ప్రాంతాల్లో తమ ఆధిపత్యాన్ని పెంచుకుంటూ యువతను వ్యసనాలకు గురిచేస్తున్నాయని సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కాలనీలు, కార్మిక ప్రాంతాల సమీపంలో కూడా అక్రమ మద్యం విక్రయాలు సాగుతున్నాయని, దీంతో మహిళలు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానిక మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. కుటుంబ కలహాలు, రోడ్డు ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు మాత్రం స్పందించడం లేదని విమర్శిస్తున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వెళ్లినా కేవలం పైపై దాడులు చేసి మళ్లీ అదే పరిస్థితి కొనసాగనివ్వడం వెనక సిండికేట్ మాఫియాతో అధికారుల కుమ్మక్కు ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది అధికారులకు నెలవారీ మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అందుకే అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాల కారణంగా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం నష్టం వాటిల్లుతుండగా, మరోవైపు ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మద్యం సిండికేట్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, బాధ్యులైన అధికారులపై కూడా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

-వృద్ధులకు మజ్జిక ప్యాకెట్లు పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 08, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వృద్ధులకు మజ్జిక ప్యాకెట్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ



చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి అల్వాల ధర్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ జాగిర్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని నాయకులు ఆకాంక్షించారు.

# కొత్తపల్లి పిఎసిఎస్ ఇంచార్జ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ

-డాక్టర్ వెనిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి

కోటగిరి తెలంగాణ పత్రిక మే 8.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘం కార్యాలయంలో హైకోర్టు ప్రభుత్వ ఆదేశాల మేరకు, కోఆపరేటివ్ శాఖ సూచనల ప్రకార శుక్రవారం పిఎసిఎస్ కొత్తపల్లి సొసైటీ ఇన్చార్జి చైర్మన్ గా డాక్టర్ వెనిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి పాలకవర్గ సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఇంచార్జ్ చైర్మన్గా డాక్టర్ వెనిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి బాధ్యతలు చేపట్టారు. పాలకవర్గ సభ్యులు డైరెక్టర్లుగా పులిచెర్ల లక్ష్మారెడ్డి, గుగులోతు తుకారాం, వల్లెపల్లి శ్రీనివాసరావు, దుబాస్ కృష్ణ, సురేష్ పటేల్, బాటి నిరంజన బాయి, సుభాష్ పటేల్ శంకర్ బాధ్యతలు





స్వీకరించారు. పిఎసిఎస్ కొత్తపల్లి ఇంచార్జ్ సెక్రటరీ కమలేష్, ప్రభుత్వ పర్సన్-ఇన్-చార్జ్ ఎం. పుష్ప నుండి పాలకవర్గం అధికారికంగా చార్జ్ తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పాలకవర్గం సొసైటీ కార్యాలయంలో రైతులకు సంబంధించిన ట్యాబ్ ఎంట్రీలు ఇతర సేవలను పరిశీలించారు. రైతులకు అవసరమైన సేవలను త్వరితగతిన పారదర్శకంగా అందించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రైతుల పనులను ఆలస్యం చేయకుండా వెంటవెంటనే పూర్తి చేయాలని సూచించారు .సొసైటీ వ్యవహారాల్లో ఎటువంటి అశ్రద్ధ వహించవద్దని సిబ్బందికి సూచించడం జరిగింది. ప్రతిరోజూ పాలకవర్గం పర్యవేక్షణ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ముత్యాల పోచమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న కేటీఆర్

-అమ్మవారికి ప్రత్యేక పూజలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 08

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం రెండు రోజులపాటు కార్యక్రమాలు నేత్రపర్వంగా నిర్వహించారు మొదటి రోజున అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి రెండవ రోజు అమ్మవారి కల్యాణానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు సంఘ సభ్యులు కేటీఆర్ కు ఘనసాగతం పలికి శాలువాలతో సత్కరించారు కేటీఆర్ వెంట నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య. గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య. వివిధ గ్రామాలకు





ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి కళ్యాణాన్ని వేద పండితులు సుదర్శన్ శర్మ. నేత్రపర్వంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి వోడి బియ్యం కట్న కానుకలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తామని పోచమ్మ తల్లి దయవల్ల పాడి పంటలు పిల్ల పాపలతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో ఉండేలా అమ్మవారి ఆశీస్సులు మాపై కలిగి ఉంటాయని వాళ్లు విశ్వాసాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మాల సంఘ సభ్యులు దుబాసి రాజు చింతల కిష్టయ్య ఆంజనేయులు మాల సంఘ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

# పశువులకు ఉచిత వైద్య శిబిరం

కోటగిరి తెలంగాణ పత్రిక మే 8 .

కోటగిరి ఉమ్మడి మండలంలోని శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సుద్దులం టాక్లి గ్రామాలలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య,గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 58 పశువులకు వివిధ అనారోగ్య సమస్యలకు చికిత్స చేయడం జరిగింది,అలాగే 45 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం,30 జీవాలకు సాధారణ చికిత్స చేయడం జరిగింది . ఈ శిబిరంలో మేలు జాతి దూడల ప్రదర్శన,పశువుల పెంపకందార్లకు వేసవి కాలంలో యాజమాన్య పద్ధతులు,పశువులకు వచ్చే వ్యాధులు,అనారోగ్య సమస్యలు,పాడి





దిగుబడి,దూడల సంరక్షణ వంటి అంశాల మీద అవగాహన ఇవ్వడం జరిగింది.ప్రజాప్రతినిధుల చే రైతులకు సబ్సిడీ మీద గడ్డి విత్తనాలు,ఉచిత లవణ మిశ్రమం,మందులు ఇవ్వడం జరిగిందనీ మండల పశువైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, సుద్దులం గ్రామ సర్పంచ్ గైక్వాడ్ మీనా జగన్నాథ్ రావు ఉప సర్పంచ్ జాదవ్ సుస్మిత సోఫాన్ రావు, టాక్లి గ్రామ సర్పంచి పద్మావతి సాయికిరణ్,ఉప సర్పంచి సురేఖ జ్యోతిపాల్ పశు వ్యాధి ప్రయోగ శాల అదనపు సహాయ సంచాలకులు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే,పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్,సిబ్బంది సుధీర్ గౌడ్,అటెండర్లు భూమేష్,సతీశ్,భాస్కర్,గోపాల మిత్రులు రాము,నగేశ్,తుకారాం,సాయిలు,పశు మిత్ర రాజేశ్,పశుపెంపకందార్లు పాల్గొన్నారు.

# ప్రముఖ సంఘసేవకులు శాంతి ప్రకాష్ శుక్ల మృతి సమాజానికి తీరని లోటు





-వేముల మార్కండేయులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 08, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ సంఘసేవకులు, న్యాయవాది శాంతి ప్రకాష్ శుక్ల మృతి సమాజానికి తీరని లోటని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, భారత్ నిర్మాణ్ వాలంటరీ వేముల మార్కండేయులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.దాదాపు 40 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ పేదరిక నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన శాంతి ప్రకాష్ శుక్ల, బాల కార్మిక పాఠశాలలను దశాబ్దకాలం పాటు నిర్వహించి ఎన్నో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. ఆయన స్థాపించిన వీ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, పర్యావరణ సంస్థ, సిరిసిల్ల వెల్ఫేర్ అసోసియేషన్, సిరిసిల్ల వినియోగదారుల సంఘం ద్వారా వినియోగదారుల హక్కుల కోసం పోరాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని తెలిపారు.లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో కూడా శాంతి ప్రకాష్ శుక్ల కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆయన తండ్రి అమృతలాల్ శుక్లా స్వాతంత్ర సమరయోధుడిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన విప్లవ భావాల కుటుంబం నుంచి వచ్చినప్పటికీ, శాంతి ప్రకాష్ శుక్ల ఎంతో శాంత స్వభావంతో సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారని అన్నారు.సాహిత్య, సామాజిక, ఆరోగ్య రంగాల్లో కూడా ఆయన విశేష సేవలు అందించారని, లయన్స్ క్లబ్ సభ్యునిగా పల్స్ పోలియో కార్యక్రమాలు, నేత్ర వైద్య శిబిరాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. యువజన సంఘాలు, నెహ్రూ యువ కేంద్రాలతో కలిసి అనేక శిక్షణా శిబిరాల్లో పనిచేశారని గుర్తుచేశారు.తనకు శాంతి ప్రకాష్ శుక్లతో దాదాపు 30 సంవత్సరాల అనుబంధం ఉందని, ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందానని వేముల మార్కండేయులు భావోద్వేగంగా పేర్కొన్నారు. స్లమ్ ప్రాంతాల్లో మహిళా సంఘాల ఏర్పాటు కోసం కూడా ఆయన విశేష కృషి చేశారని తెలిపారు.శాంతి ప్రకాష్ శుక్ల మరణం సిరిసిల్ల ప్రజలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు పెద్ద లోటని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ఇవ్వాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

-కలెక్టర్ ఇలా త్రిపాఠి




తెలంగాణ పత్రిక నిజామాబాద్, మే 08 :

ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష జరిపారు. ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 17,789 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 11,425 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 6364 మంది హాజరుకానున్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, ప్రతీరోజు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఫస్టియర్ పరీక్షలు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు సెకండియర్ పరీక్షలు కొనసాగుతాయని అన్నారు. వార్షిక పరీక్షల తరహాలోనే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతీ అంశాన్ని కూలంకషంగా పరిశీలిస్తూ తుది ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రైవేటు సెంటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, పోస్టల్, మెడికల్ అండ్ హెల్త్ తదితర లైన్ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రశ్నపత్రాలను ఆయా రూట్ ల వారీగా పోలీసు బందోబస్తు మధ్య తీసుకెళ్లాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా రక్షిత మంచినీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని, తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో అందుబాటులో ఉంచాలని, మూడు పరీకా కేంద్రాలకు కలుపుకుని ఒకటి చొప్పున 108 అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కాగా, పరీక్షలు ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించాలని అన్నారు. కాపీయింగ్ ను నిరోధించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్, నిజామాబాద్ ఏసీపీ బి.ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనగణనపై ప్రజల్లో చైతన్యం

-ప్రతి కుటుంబం వివరాలు నమోదు చేయాలి
-జనగణనపై ఘనంగా అవగాహన ర్యాలీ: అదనపు కలెక్టర్





మే 08, తెలంగాణ పత్రిక

జిల్లా కేంద్రంలో జనగణనపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి ఘనంగా జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు తెలియపరిచేలా అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగస్తులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని క్రీడా మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా శ్రీపురం కూడలి రోడ్డు ప్రధాన వీధుల మీదుగా సాగిన ర్యాలీలో పాల్గొని జనగణన ప్రాముఖ్యతను వివరిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ...., జనగణన దేశ అభివృద్ధికి పునాది వంటిదని తెలిపారు. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జనగణన ద్వారా దేశ జనాభా, జీవన పరిస్థితులు, విద్య, ఉపాధి, గృహ వసతులు, సామాజిక పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించబడుతుందని తెలిపారు. ఈ గణాంకాల ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తాయని చెప్పారు. ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయించడం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు. సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, అది కేవలం ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పన కోసమే ఉపయోగించబడుతుందని స్పష్టం చేశారు. జనగణన ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల అవసరాలను సరిగా అంచనా వేసి విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, గృహనిర్మాణం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి జనగణన విజయవంతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం విద్యార్థులు జనగణన ప్రాముఖ్యతపై ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని సుజాత, డిఇఓ రమేష్ కుమార్ రెవెన్యూ అధికారులు, డీఎంహెచ్వో రవి నాయక్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండేపల్లి మోడల్ స్కూల్ లో ఉచిత సమ్మర్ క్యాంప్

-అన్ని పాఠశాల లోని 6వ తరగతి నుండి 9 వ తరగతి చదివే బాల బాలికలు అప్లై చేసుకోవచ్చు
-ప్రిన్సిపాల్ మామిళ్ళ విఠల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 08, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ల పల్లి మండలం మండేపల్లి లో పి యమ్ శ్రీ ఆదర్శ పాఠశాల మండేపల్లి ఆధ్వర్యంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం "సమ్మర్ క్యాంప్--2026" నిర్వహించబడుతోంది. ఈ సమ్మర్ క్యాంప్‌ను మే 11 నుండి మే 25, 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మామిళ్ళ విఠల్ తెలిపారు.మండలం లోని అన్ని పాఠశాల్లో 6 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న



బాలురు మరియు బాలికలు ఈ క్యాంప్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.ఈ సమ్మర్ క్యాంప్‌లో కథా చెప్పడం, వ్యక్తిత్వ వికాసం, చిత్రలేఖనం, మాక్ పార్లమెంట్, ఔట్ డోర్ గేమ్స్ , ఇండోర్ గేమ్స్, యోగా, కరాటే, కంప్యూటర్ శిక్షణ వంటి విభిన్న కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. విద్యార్థులు తమ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరింది. ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే మొ.హనీఫ్ ట్రైనర్ 9966638445 గారిని సంప్రదించి తమ పిల్లలను నమోదు చేయించాలని సూచించారు.

# యవన్ ను కులదురహంకార హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

-కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు రెముడాల పరుశు రాములు డిమాండ్

మిర్యాలగూడ ప్రతినిధి//మే 8:(తెలంగాణ పత్రిక):-

హైదరాబాద్ నగర నడిబొడ్డున గురువారం రాత్రి యవన్ అనే యువకుడు కులాంతర ప్రేమలో ఉన్నందుకు యువతీ సోదరులు బంధువులు ప్లాన్ ప్రకారం క్రూర హత్య చేశారని తక్షణమే ఆ హంతకులను కఠినంగా శిక్షించాలని కేవిపిఎస్ మిర్యాలగూడ కమిటి రాష్ట్ర పోలీసు ఉన్నాతధికారులను డిమాండ్ చేసింది. శుక్రవారం కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు రెముడాల పరుశు రాములు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రేమించాడనే కారణంతో హత్య చేయడం శోచనీయమని చెప్పారు సికింద్రాబాద్ సీతాఫల్ మండి ఇందిరా నగర్



ప్రాంతంలో బిటెక్ 3వ సంవత్సరం విద్యార్థి యవన్ ను అమ్మాయి కుటుంబ సభ్యులు అతి కిరాతకంగా కత్తితో పొడిచి హత్య చేయడాన్ని కేవిపిఎస్ తీవ్రంగా ఖండింస్తుందన్నారు హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ ఈ హత్య ను ఎందుకు ఖండించట్లేదన్నారు. హిందువులు ప్రియబంధువులు అయితే ఎందుకు ఈహత్య జరిగిందన్నారు. రాష్ట్రం సుమారు 150 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు ఇప్పటికైనా కులాంతర వివాహిత రక్షణ చట్టం చేయాలనీ డిమాండ్ చేశారు యవన్ ను హత్య చేసిన దుండగులను పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యవన్ కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రెవెన్యూ శాఖ మంత్రిని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే

కామారెడ్డి, మేశీ8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాజుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మి కాంతా రావ్ శుక్రవారం సచివాలయం లో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ని కలిశారు. నియోజకవర్గశీ లో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రగతిని మరియు నియోజకవర్గానికి కావాల్సిన అవసరాల గురించి వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, పోడు భూముల క్రమబద్దీకరణ, ఎల్లారం తండా కు సంబంధించిన రెవిన్యూ రికార్డుల సమస్య ను వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి గారు స్పందిస్తూ ఇందిరమ్మ



ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారును ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, వారి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పెండింగులో ఉన్న అన్ని దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజలకు స్వంత ఇంటి కల సాకారం చేయటం లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉంటుందన్నారు.

# టేక్ హోమ్ రేషన్ సరుకులు పంపిణీ

- అంగన్వాడీ లో పౌష్టికాహారం
- ఏఎంసి ఛైర్మెన్ కొంగరి రవీందర్

దుబ్బాక, మే08(తెలంగాణ పత్రిక):

దుబ్బాక మండలం తిమ్మాపూర్ సెక్టార్ పరిధిలోని బల్వంతపూర్ గ్రామంలోనీ మొదటి అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు శుక్రవారం దుబ్బాక ఏఎంసీ చైర్మన్ కొంగరి రవీందర్ టేక్ హోమ్ రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కొంగరి రవీందర్



మాట్లాడుతూ ఈ నెలలో ఎండలు తీవ్రంగా ఉంటాయని, సరుకులు ఇంటికే పంపిణీ చేస్తున్నామని అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలు ఎండలో తిరగవద్దని వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప, అంగన్వాడి టీచర్ పుష్పలత, ఏఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు, తల్లులు, గర్భవతులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ లో 2026-27 కు అడ్మిషన్లు ప్రారంభం

- అడ్మిషన్ల సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ.
- ఐటిఐ తో ఎన్నో ఉపాధి అవకాశాలు కళాశాల ప్రిన్సిపాల్ జి. కనకయ్య.

దుబ్బాక, మే08(తెలంగాణ పత్రిక):

దుబ్బాకలోనీ ఐటిఐ, ఏటిసి లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల వాల్ పోస్టర్ ను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ జి. కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైయ్యాయని, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఐటిఐ, ఏటిసి వివిధ ట్రేడ్ లలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అడ్మిషన్ పొందిన వారికి ప్రభుత్వం ప్రతినెల రెండు వేల రూపాయలు స్కాలర్షిప్ అందిస్తుందని, సంస్థలో అనుభవజ్ఞులైన బోధకులచే నాణ్యమైన శిక్షణ, ఆధునిక యంత్ర సామాగ్రితో ప్రాక్టికల్ ట్రెనింగ్ అందించబడుతుందనితెలిపారు. శిక్షణ పూర్తి అయ్యాక ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయన్నారు. అడ్మిషన్లకు కొరకు కావలసినవి విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ప్రభుత్వ ఐటిఐ,



అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ దుబ్బాక కార్యాలయాన్ని సంప్రదించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రెనింగ్ ఆఫీసర్ పి. యాదగిరి, అసిస్టెంట్ ట్రెనింగ్ ఆఫీసర్లు పీరాజి, రాజు, ఆతిఫ్, సాయి, భరత్, రక్షిత్, సాయి, శశిధర్ కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 10న తెలంగాణ రన్ - 2026




మే08(తెలంగాణ పత్రిక):

సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన "తెలంగాణ రన్ --2026" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సొసైటీ ప్రధాన కార్యదర్శి మగ్గరి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఉదయం 5.30 గంటలకు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుంచి తెలంగాణ రన్ ప్రారంభం అవుతుందని, ప్రధాన మార్గాల మీదుగా కొనసాగి తిరిగి కలెక్టరేట్ మైదానంకు చేరుకుంటుందని అన్నారు. 2 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల విభాగాల్లో రేసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రన్ ను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు తెలంగాణలో రన్నింగ్ సంస్కృతిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పరుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఇండ్ల గణన ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి

**- జనగణన సంచాలకులు భారతి హోళికేరి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి , మే 08 (తెలంగాణ పత్రిక):**

జనగణన-2027 మొదటి విడతలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జనగణన సంచాలకులు భారతి హోళికేరి సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జనగణన, ఇండ్ల గణన, సెల్ఫ్ ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనగణన సంచాలకులు మాట్లాడుతూ ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులందరూ పూర్తి అవగాహనతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గణన చేపట్టాలని సూచించారు. సన్నాహక చర్యలను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని, గణన ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ఫ్ ఎమ్యునరేషన్ లో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులను, మహిళ సంఘాలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లాలో సెల్ఫ్ ఎమ్యునరేషన్ ప్రక్రియ గూర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలని మే-10 తేదీ వరకే ఈ అవకాశాన్ని ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లను ఆదేశించారు.



ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ... జిల్లాలో 8573 సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేసినట్లు, ఈ రెండు రోజుల్లో ఎక్కువ మందిని సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో జనగణన-2027 మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమన్వయంతో సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. జనగణన 25 ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమావేశంలో డిఆర్వో నాగరాజమ్మ, సిపిఓ దశరథం, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జనగణన--2027 విజయవంతానికి ప్రజలు భాగస్వాములు కావాలి

**-జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన జనగణన అధికారి కె. హైమావతి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 8 (తెలంగాణ పత్రిక)**

జనగణన--2027 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని, ప్రభుత్వం కల్పించిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రధాన జనగణన అధికారి కె. హైమావతి సూచించారు. జనగణన--2027పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రత్యేక ప్రచార వాహనాన్ని శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పన, వనరుల పంపిణీ వంటి కీలక అంశాలకు జనగణన ఆధారంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ



ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రచార వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రచార వాహనం ద్వారా సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో 20 రోజులపాటు పర్యటిస్తూ పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు జనగణన ప్రాముఖ్యతను వివరిస్తారని తెలిపారు. జనాభా లెక్కల నమోదు ప్రక్రియలో ప్రతి కుటుంబం తమ పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించడం అత్యంత అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు ఈ నెల 10వ తేదీ వరకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్ల ద్వారా సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు జనగణన అవసరం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సాంస్కృతిక సారథి కళాకారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్‌ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, డీపీఆర్‌ఓ కార్యాలయ సిబ్బంది రాంబాబు పాల్గొన్నారు. అలాగే సాంస్కృతిక సారథి కళాకారులు కళాంజలి రాజేష్, వెంకటాపురం రవి, దప్పుబాబు, కొమ్ము రవి, ఎల్లం, రవి, తిరుమలేష్, భార్గవి, క్రాంతి తదితరులు హాజరయ్యారు.

# చిన్న చిన్న సమస్యలు కూడ రాష్ట్ర ప్రభుత్వం తీర్చడం లేదు





**-ఎంపీ ఈటల రాజేందర్.**

**మే 8 (తెలంగాణ పత్రిక)**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దిశ సమావేశానికి హాజరైన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. సమావేశం తర్వాత మీడియాతో మాట్లాడిన ఎంపీ ఈటల. శుక్రవారం 49 నిమిషాల మీద మీటింగ్ జరగాల్సి ఉండగా ముఖ్యమైన అంశాల మీదనే జరిగింది. డబుల్ బెడ్ రూమ్ స్థానికంగా ఉన్న పేదవారికి మాత్రమే పంచాలని సూచించడం జరిగింది. ఆయుష్మాన్ భారత్ సరిగా అమలు కావడం లేదు. భారత ప్రధాని పేదవారికి ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని వాడుకోవాలని సూచించాము. కరెంటు వైర్లు లూస్ గా ఉండి వాటి కింద ఉన్న నివాస గృహాలకు ఇబ్బంది పడుతున్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు ఆయా ప్రాంతాలను గుర్తించి ఎస్టిమేషన్ తయారుచేసి ఇవ్వాలనీ కోరాము. నిధులు మంజూరు చేయిస్తామని చెప్పాము. కేంద్ర ప్రభుత్వం అనేక రకాల లోన్లు అందించడానికి సిద్ధంగా ఉన్న బ్యాంకర్ల నియమ నిబంధన వల్ల చాలామంది ఇబ్బంది పెడుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రాధాన్యత అంశంగా పరిగణించి.. ఇండస్ట్రీస్, షాపులు, విద్య రుణాలు ఇప్పించాలి. లోన్ల కోసం గ్యారెంటీల పేరుతో ఇబ్బందులు పెట్టొద్దని చెప్పాము. చిన్న జిల్లాలు అయితే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని అనుకున్నాము కానీ అలా జరగడం లేదు. జవహర్ నగర్, బాలాజీనగర్ డంప్ యార్డ్ పై ఇప్పటికే ముఖ్యమంత్రిని కలిశాము. త్వరలో స్థానికంగా కూడా జేఏసీ మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు

# సమీకృత జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించిన పెద్దపల్లి కలెక్టర్

**మే 8 (తెలంగాణ పత్రిక):**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేసి రోజుకు 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లు, లిఫ్టింగ్, ట్యాబ్ ఎంట్రీలు, కొనుగోలు కేంద్రాల పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ప్యాడీ లోడింగ్ పనుల ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్‌చార్జ్‌లు సమర్థవంతంగా పర్యవేక్షించడం లేదని గమనించినట్లు తెలిపారు. ఇకపై ప్రతి కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యం వేగంగా రైస్ మిల్లులకు చేరేలా సెంటర్ ఇన్‌చార్జ్‌లు ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లాలో ఇంకా 3 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, కొనుగోళ్ల వేగాన్ని తక్షణమే పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గత సీజన్‌లో రోజుకు 14 నుండి 15 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోళ్లు జరిగాయని, ప్రస్తుతం రోజుకు కేవలం 8 వేల మెట్రిక్ టన్నుల మాత్రమే కొనుగోలు జరుగుతోందన్నారు. వెంటనే కొనుగోళ్ల వేగం పెంచి రోజుకు కనీసం 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# స్వీయ గణన నమోదులో భాగస్వామ్యులు కావాలి

**-జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్**



**మే 08, తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

జనగణన 2027 లో భాగంగా స్వీయ గణన నమోదులో భాగస్వామ్యులు కావాలని, ఈ నెల 10 వ తేదీతో స్వీయ గణన నమోదు గడువు ముగియనుందని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రకటన జారీ చేశారు. స్వీయ గణన కోసం https://se.census.gov.in వెబ్ సైట్ ద్వారా లాగిన్ కావాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియకు కేవలం 5 నిమిషాల సమయం పడుతుందని, వెబ్ సైట్ పూర్తి స్థాయిలో సురక్షితమని స్పష్టం చేశారు. ప్రజల సమాచారం పూర్తిభద్రంగా ఉంటుందని వెల్లడించారు. 34 ప్రశ్నలకు సరైన సమాచారం నమోదు చేసి ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా స్వీయ గణన చేసుకుని ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు. జనగణనకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 1855 కు సంప్రదించాలని, ఈ నంబర్ 24x 7 అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. "నేడు జిల్లా కేంద్రంలో మారథాన్" జనగణన--2027 తొలి దశపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రం సిరిసిల్లలోని అంబేద్కర్ కూడలి నుండి బతుకమ్మ ఘాట్ వరకు నేడు ఉదయం 7 గంటలకు మారథాన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ మారథాన్ లో పెద్ద సంఖ్యలో తరలివచ్చి, విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**తెలంగాణ పత్రిక మే 08 పెద్దపల్లి ప్రతినిధి :**

జిల్లాలో జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కల్వశ్రీరాంపూర్ మండలంలోని కూనారం, కల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం, ఓదెల మండలంలోని పోత్కపల్లి, ఓదెల మండల కేంద్రం, సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అలాగే సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలోని జై హనుమాన్ రైస్ మిల్, సాంబశివ రైస్ మిల్, పూసాల గ్రామంలోని కనకమహాలక్ష్మి రైస్ మిల్, సుగ్లంపల్లి గ్రామంలోని లక్ష్మీ భవాని రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను ముందుగానే ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడింగ్ చేసి ఆలస్యం లేకుండా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలని సూచించారు.రైస్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం స్వీకరించాలని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించిన చెల్లింపులు వారి బ్యాంకు ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143